కోర్టు ప్రాంగణంలో ఈసేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న భూపాలపల్లి కోర్టు ప్రధాన న్యాయమూర్తి నారాయణబాబు

కోర్టులో ఈ-సేవా కేంద్రం ప్రారంభం

కృష్ణకాలనీ, మార్చి 30: భూపాలపల్లిలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం ప్రధాన న్యాయమూర్తి పీ నారాయణబాబు ఈ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కక్షిదారులు తమ కేసుల స్థితి, తమ కేసు ఏ తేదీల్లో ఉందో తెలుసుకోవాలనుకునే వారు ఈసేవా కేంద్రంలో సంప్రదించాలన్నారు. ఈ సేవా కేంద్రం కోర్టు న్యాయవాదులకు, కక్షిదారులకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జయరాం రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి ఎన్ రామచంద్రరావు, అడిషనల్ సివిల్ జడ్జి జీ అఖిల, ఏపీ అనితవాణి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొని పూజలు చేస్తున్న గౌడ సంఘం సభ్యులు

రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

గణపురం, మార్చి 30: మండలంలోని ధర్మారావుపేటలో కంఠమహేశ్వర సుర మాంబ సహిత రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన శనివారం ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం అధ్యక్షుడు నారగోని ఎల్లస్వామి గౌడ్ ఆధ్వర్యంలో కుల సంఘం, ఆలయ నిర్మాణ ప్రతిష్ఠ కమిటీ, సంఘం సభ్యుల సమక్షంలో గౌడ జెట్టి పూజారులు ఏరుకొండ రమేశ్, బాసంపెల్లి రాజు పూజలు నిర్వహిస్తున్నారు. తొలిరోజు అమ్మవారి విగ్రహాలను మేళా తాళాలతో ఊరేగించి, రెండో రోజు హోమం చేశారు. మూడోరోజైన శనివారం ఆలయంలో దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. నాలుగోరోజు ఆదివారం భక్త సురమాంబదేవి నాటకం ప్రదర్శన, ఐదోరోజు జలబిందెల కార్యక్రమం, ఆరోరోజు కుల సంఘం సభ్యుల ఇంటి నుంచి బోనాల చెల్లింపు, కల్యాణం నిర్వహించి బలిహరణం చేయనున్నారు. గౌడ సంఘం సభ్యులు దూలం రమేశ్, పూజారి రాజేందర్, బొడిగ కొమురయ్య, పాలకుర్తి తిరుపతి, దూలం శంకరయ్య, దొంగల మొగిలి, నారగోని రాజమల్లు, పూజారి కుమారస్వామి, పాలకుర్తి సుభాష్ పాల్గొన్నారు.

బొప్పారంలో గడ్డివాము దగ్ధం

కాటారం, మార్చి 30: మండలంలోని బొప్పారంలో రైతు బుర్రి మల్లయ్యకు చెందిన గడ్డివాము శనివారం ప్రమాదవశాత్తు దగ్ధమైంది. గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది నీళ్లను ట్యాంకర్‌తో తెచ్చి మంటలను ఆర్పేశారు. బాధితుడికి రూ. 50 వేల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

తాగునీటి ఎద్దడిని నివారించాలి

- అవసరమైతే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి
- సమస్య ఏర్పడితే ఎంపీడీవోలదే బాధ్యత
- సమీక్షలో భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా

భూపాలపల్లి రూరల్, మార్చి 30: తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడితే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చేపట్టిన చర్యలు, వివిధ దశల్లో ఉన్న పనుల పురోగతిపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఆర్‌డబ్ల్యూఎస్, మి షన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులతో గ్రామపంచాయతీల వారీగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆయన మా ట్లాడుతూ జిల్లాలోని 241 గ్రామ పంచాయతీల్లో వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పైపులైన్ లీకేజీల మరమ్మతులు, నూతన పైప్ లైన్ల ఏర్పాటుకు ప్రభుత్వం రూ.3.91కోట్లు మంజూరు చేసిందని పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడితే ఎంపీడీవో పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. గ్రామాల్లో మరమ్మతులు చేస్తున్న బోర్లు, చేతిపంపులను ఏప్రిల్ 4వ తేదీలోగా పూర్తి చేయాలని, వేసవి ముగిసేంత వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించి తాగునీటి సమస్యలపై నివేదికలు అందజేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, డీపీవో నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

బావిని పరిశీలిస్తున్న ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

నీటి నిల్వాలను వృథా చేయొద్దు

- ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

గోవిందరావుపేట, మార్చి 30: గ్రామాల్లోని నీటి నిల్వాలను వృథా చేయకుండా, సక్రమంగా ఉపయోగించుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం మండలంలోని బుస్సాపూర్, దుబ్బగూడెం, తాతయ్యపల్లిలోని నీటి సరఫరా స్థితిగతులను ఆమె పరిశీలించారు. ప్రతి రోజు నీటి సరఫరా, అధికారుల పనితీరు, నల్లా కనెక్షన్లపై ఆరా తీశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎం డలు మండుతున్నందున గ్రామాల్లో తాగునీటిని విని యోగించుకోవాలని సూచించారు. ఏటూరునాగారం మండలం రాంనగర్, వాజేడు మండలంలోని పూసూరు, జిల్లాలోని అన్ని గ్రామాలకు రామప్ప సరస్సులోని పంపు హౌస్‌ల ద్వారా తాగునీటిని అందించనున్నట్లు తెలిపారు. బోర్ల పనితీరును గ్రామ ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. మరమ్మతులో ఉన్న చేతిపంపులు, బోర్లు, తాగునీటి బావులు, తదితర నీటి వనరులను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. విద్యుత్ శాఖ డీఈ నాగేశ్వర్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి అజార్‌సయ్యద్, గ్రిడ్ అధికారి సంధ్యారాణి, ఎంపీడీఓ జోహర్‌రెడ్డి, ఎంపీఓ సాజిదాబేగం పాల్గొన్నారు.

చెక్‌పోస్టును తనిఖీ చేసిన

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, మార్చి 30: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సీర్ నగర్ (బాంబులగడ్డ)లో ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వేలైన్స్ టీమ్ చెక్‌పోస్టును శనివారం ఎస్పీ కిరణ్ ఖరే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా మద్యం, నగదు, మాదకద్రవ్యాలు, ఎన్నికల్లో ప్రభావితం చేసే బహుమతులు తరలించకుండా చూడాలని అన్నారు. స్టాటిక్ సర్వేలైన్స్ టీమ్ చెక్‌పోస్టు రికార్డును పరిశీలించారు. 24 గంటలు చెక్‌పోస్టులో వీడియోగ్రఫీతో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. భూపాలపల్లి ఎస్సై, సిబ్బంది ఉన్నారు.

పోలీసులకు సన్మానం

శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లు నారాయణ రెడ్డి, వెంకటయ్య, గోపాల్ రెడ్డిలకు ఆత్మీయ వీడ్కోలు, ఘన సన్మానం శనివారం జరిగింది. వారిని ఎస్పీ కిరణ్ ఖరే ఘనంగా సన్మానించి, గృహోపకరణాలు అందించారు. ఎస్పీ మాట్లాడుతూ దాదాపు 35 ఏళ్లు విధి నిర్వహణలో ఉత్తమసేవలు అందించారని తెలిపారు. ఏఆర్ అడిషనల్ ఎస్పీ వేముల శ్రీనివాస్, రిజర్వు ఇన్స్పెక్టర్లు నగేశ్, శ్రీకాంత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఇంటి ముందు ఆత్మహత్యాయత్నం

తగిన ప్రాధాన్యం దక్కడంలేదని భూపాలపల్లి కాంగ్రెస్ నాయకుడి ఆవేదన

హైదరాబాద్‌ల ఆత్మహత్యకు యత్నిస్తున్న కృష్ణసాగర్‌ను అడ్డుకుంటున్న పోలీసులు

భూపాలపల్లి రూరల్, మార్చి 30: భూ పాలపల్లి పట్టణంలోని ఫకీరుగడ్డకు చెందిన కృష్ణసాగర్ శనివారం హైదరాబాద్ జూబ్లీ హిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముందు ఆత్మహత్యకు ప్రయత్నించాడు. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణసాగర్ తల్లి దండ్రులు చిన్నతనంలో చనిపోగా మాజీ సర్పంచ్ బుర్ర చంద్రయ్య పెంచి పెద్ద చేశారు. అతడు భూ పాలపల్లి పట్టణంలో డిగ్రీ వరకు చదువుకున్నాడు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ముఖ్యకార్యకర్తగా పని చేస్తున్నాడు. అసెంబ్లీ ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డిని అరెస్ట్ చేసినప్పుడు భూపాలపల్లిలోని సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. ఎమ్మెల్యేగా సత్యనారాయణ రావు గెలిచిన తర్వాత ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగానే వారికే ప్రాధాన్యం పెరుగుతోందని, మొదటి నుంచి పనిచేసిన వారిని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసేవాడు. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డికి తెలియజేయడానికి అపాయింట్‌మెంట్ కోరినా ఇవ్వకపోవడంతో జూబ్లీహిల్స్‌లోని ఆయన ఇంటి ముందు శనివారం ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించగా, పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి

భూపాలపల్లిలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

కృష్ణకాలనీ, మార్చి 30: పార్లమెంట్ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు అన్నారు. ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కేటీకే-5ఇంక్లైన్ కమాన్ నుంచి బాంబులగడ్డ వరకు జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్‌మార్చ్, కవాతు నిర్వహించారు. డీఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై జెండాఊపి ప్రారంభించి మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో లోక్‌సభ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యమన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధమని అన్నారు. చిట్యాల సీఐ మల్లేశ్, భూపాలపల్లి డివిజనల్ పరిధిలోని ఎస్సైలు, సీఆర్‌పీఎఫ్, సబ్ డివిజనల్ పరిధిలోని పోలీసులు పాల్గొన్నారు.

అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టు ఏర్పాటు చేయాలి

మాట్లాడుతున్న వెంకటాపురం సీఐ బండారు కుమార్

వాజేడు, మార్చి 30 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని వెంకటాపురం సీఐ బండారు కుమార్ అన్నారు. ఎస్పీ శ బరీష్ ఆదేశాల మేరకు సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌లోని తాళ్లగూడెం, భద్రకాళీ, వెంకటాపురం, ఆలుబాక, వాజేడు, పేరూరు ఎస్సైలతో పేరూరు పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టులు పెట్టి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాళ్లగూడెం, భద్రకాళీ పోలీస్టేషన్ల ఇన్స్పెక్టర్లు హుబులాల్ చంద్రకార్, సత్యవతి సాహూ, ఎస్సైలు మహేశ్వర శంకర, సురేష్‌బిన్, వెంకటాపురం, ఆలుబాక, వాజేడు, పేరూర్, ఎస్సైలు రేఖ అశోక్, కొప్పుల తిరుపతిరావు, చవాళ్ల వెంకటేశ్వరరావు, గోర్ల రమేశ్ పాల్గొన్నారు.

ఘనంగా రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ

శాంతి ర్యాలీలో పాల్గొన్న పాస్టర్లు, క్రిస్టియన్లు

కృష్ణకాలనీ, మార్చి 30: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని సీఆర్ నగర్ నుంచి జవహర్‌నగర్‌లో ఉన్న కాన్వెంట్ చర్చి వరకు రన్ ఫర్ జీసస్ శాంతిర్యాలీ ఘనంగా నిర్వహించారు. పాస్టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మనోహర్, గౌరవ అధ్యక్షుడు కనకరత్నం ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీ ప్రారంభించి మాట్లాడారు. జిల్లా సెక్రటరీ జాన్ రమేశ్, నాయకులు సదానందం, థామస్, శాంతిరాజ్, సదానందం రన్ ఫర్ జీసస్ కో ఆర్డినేటర్ డానియేల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

టాటా ఏస్ బోల్తా.. తప్పిన పెను ప్రమాదం

బోల్తా పడిన వాహనాన్ని పైకి లేపుతున్న పోలీసులు, స్థానికులు

చిట్యాల, మార్చి 30: టాటా ఏస్ వాహనంలో తరలిన పదోతరగతి విద్యార్థినులు పరీక్ష కేంద్రం వద్ద దిగుతుండగా రోడ్డు పక్కకు వెళ్లి బోల్తా పడింది. మండల కేంద్రంలోని కేజీబీవీకి చెందిన 12 మంది విద్యార్థినులను సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరీక్ష సెంటర్‌కు టాటా ఏస్ వాహనంలో తరలించారు. దీంతో త్వరగా దిగేందుకు విద్యార్థినులు ఒకే వైపు రావడంతో వాహనం లోయలోకి వెళ్లి బోల్తా పడింది. అక్కడే ఉన్న తల్లిదండ్రులు గమనించి విద్యార్థులను లాగారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వాస్తవ పరిస్థితులను పరిశీలించారు. ఎస్సై శ్రవణ్ విద్యార్థులను దవాఖానకు తరలించారు. అనంతరం విద్యార్థులు పరీక్ష కేంద్రానికి వచ్చి పరీక్ష రాశారు. 12మంది విద్యార్థినులు స్వల్పంగా గాయపడ్డారు.

బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

కృష్ణకాలనీ, మార్చి 30: బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. హనుమకొండలోని మడికొండలో ఉన్న సత్యసాయి కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించే సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి టీ హరీశ్‌రావు, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధి మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు హాజరవుతారన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



నివాళులర్పిస్తున్న జడ్పీ వైస్‌పర్సన్ బడే నాగజ్యోతి

మృతుల కుటుంబాలకు పరామర్శ

మంగపేట, మార్చి 30: మండలంలో మృతుల కుటుంబాలను ములుగు జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి శనివారం పరామర్శించారు. తిమ్మంపేటకు చెందిన దంతనపెల్లి బుచ్చయ్య ఇటీవల మృతిచెందగా అతడి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. చెరుపల్లికి చెందిన ముత్తినేని సరోజన, పూజారి మహేశ్, బాలన్నగూడెంకు చెందిన గద్దె లక్ష్మయ్య ఇటీవల మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేశ్, జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య, జిల్లా నాయకుడు వత్సవాయి శ్రీధర్ వర్మ, జగదీశ్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, ఏటూరునాగారం సర్పంచ్ ఈసం రామ్మూర్తి, మండల నాయకులు చిలకమర్రి రాజేందర్, చిట్టిమల్ల సమ్మయ్య, దిడ్డి శ్రీనివాస్, చల్లగురుగుల తిరుపతి, తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎగ్గడి అర్జున్, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి శ్రీహరి, గ్రామ ఇన్‌చార్జి పూజారి సతీశ్, రజిత పాల్గొన్నారు.

అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా చేస్తున్న దళిత సంఘాల నాయకులు

ఎంపీ టికెట్ మాదిగలకే ఇవ్వాలి

కృష్ణకాలనీ, మార్చి 30 : కాంగ్రెస్ పార్టీ వరంగల్ లోక్‌సభ టికెట్‌ను మాదిగ సామాజిక వర్గానికే ఇవ్వాలని అంబేద్కర్ యువజన సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పుల్లా ప్రేమ్, దళిత సంఘాల నాయకుడు రేణుకుంట్ల కొమురయ్య సాగర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ వరంగల్ ఎంపీ టికెట్ మాదిగకు ఇవ్వకుంటే కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడిస్తామని హెచ్చరించారు. భూపాలపల్లి ఎస్సై పవన్ కుమార్ చేరుకొని ఆందోళనకారులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దళిత సంఘాల నాయకులు కోడెపాక సంజీవయ్య, మంతెన రాజేశ్, సంజీవ్, శ్రీనివాస్, రాజమౌళి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

నోటీసు అందజేస్తున్న పంచాయతీ సిబ్బంది

చికెన్, చేపల వ్యాపారులకు నోటీసులు

ఏటూరునాగారం, మార్చి 30: మండల కేంద్రంలో చికెన్, చేపలు విక్రయిస్తున్న వారికి శనివారం గ్రామపంచాయతీ నుంచి నోటీసులు జారీ చేశారు. చికెన్, చేపల వ్యర్థాలను జంపన్న వాగు కరకట్ట పక్కనే పడేయడంతో సమీపంలో నివసిస్తున్న వారు దుర్వాసన భరించలేక పోతున్నామని ఇటీవల గ్రామపంచాయతీలో ఫిర్యాదు చేశారు. దీంతో గ్రామపంచాయతీ సిబ్బంది సదరు వ్యాపారులకు నోటీసులు జారీ చేశారు. వ్యాపారులు వ్యర్థాలను డ్రమ్ముల్లో దూర ప్రాంతాలకు తరలించి పడేయాలని కార్యదర్శి రమాదేవి నోటీసులిచ్చారు.

కమలాపురంలో ఎక్సైజ్ దాడులు

మంగపేట, మార్చి 30: మండలంలోని కమలాపురంలో శనివారం ఏటూరునాగారం ఎక్సైజ్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 10లీటర్ల సారా, 900 లీటర్ల చక్కెర పానకాన్ని స్వాధీనం చేసి, సారా తయారు చేస్తున్న లెంకల లక్ష్మణ్‌రావు, చల్లా శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. కానిస్టేబుళ్లు నవీన్, శ్రీనివాస్‌గౌడ్, వీరన్న, నాగరాజు ఉన్నారు.

మోటర్లు పెడితే క్రిమినల్ కేసులు

కృష్ణకాలనీ, మార్చి 30 : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని మున్సిపల్ కమిషనర్ టీ రాజేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొందరు అక్రమంగా పైపులైన్‌కు మోటర్లు బిగించి నీటిని వినియోగించుకుంటున్నారని, దీంతో దిగువ ప్రాంత ప్రజలకు అందడంలేదన్నారు. ఇప్పటికే కొన్ని మోటర్లను సీజ్ చేశామని, ఇంకా ఎవరైనా ఉంటే ఏప్రిల్ 2లోగా తొలగించుకోవాలని, లేదంటే వారిపై మున్సిపల్ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కమిషనర్ హెచ్చరించారు.

నిర్వాహకులను తహసీల్దార్ ముందు హాజరుపరిచిన ఎస్సై

బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవు

టేకుమట్ల, మార్చి 30: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లో ఎవరైనా మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్టపరంగా కఠినచర్యలు తప్పవని ఎస్సై ప్రసాద్ హెచ్చరించారు. మండలంలోని రామకృష్ణాపూర్(వీ)కు చెందిన మంచాల మల్లయ్య, గర్మిళ్లపల్లికి చెందిన కటకం శ్రీనివాస్ కిరాణం షాపులో మద్యం అమ్ముతుండగా పట్టుకుని శనివారం తహసీల్దార్ విజయలక్ష్మి ఎదుట బైండోవర్ చేశారు. మళ్లీ మద్యం అమ్ముతూ పట్టుబడితే రూ. 2 లక్షల జరిమానాతోపాటు కోర్టుకు హాజరుపరుస్తాని హెచ్చరించారు.

బ్రిడ్జి పనులను వెంటనే చేపట్టాలి

టేకుమట్ల, మార్చి 30: మండలంలోని కలికోటపల్లి – పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు మధ్య మానేరువాగుపై అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలని టీఎస్ ఎమ్మార్సీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య అన్నారు. 2016లో స్పీకర్ మధుసూదనాచారి, మంథని ఎమ్మెల్యే పుట్ట మధు రూ. 47 కోట్లతో శంకుస్థాపన చేశారని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు పూర్తికాలేదని, మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చొరవ తీసుకుని పనులు ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు.

అనధికార ఇసుక రవాణాపై కొరడా

ములుగు రూరల్, మార్చి 30: అనధికార ఇసుక రవాణాపై కొరడా ఝుళిపిస్తున్నట్లు ములుగు ఎస్సై రవీందర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వాహనాలు సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామన్నారు. ఇసుక అక్రమ రవాణాపై ఎవరైనా సమాచారం ఇస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి

ములుగు రూరల్, మార్చి 30: బాల్య వివాహాలను నిర్మూలించాలని ములుగు సీడీపీఓ కే స్వాతి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహాలు నిషేధం-2006, అక్రమ దత్తత నిషేధ చట్టాలపై ఐసీడీఎస్ సిబ్బందికి, సూపర్‌వైజర్స్, అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ బాల్య వివాహం వారి అభ్యున్నతికి విఘాతం కలుగుతుందన్నారు. బాలల పరిరక్షణ అధికారి ఓంకార్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో బాలల పరిరక్షణ కమిటీలను మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. సూపర్‌వైజర్లు అరుణ్, ఖమరున్నిసా, భాగ్యలక్ష్మి, అంజమ్మ పాల్గొన్నారు.

ఇసుక సంపద దోపిడీని అరికట్టాలి

వాజేడు, మార్చి 30 : ఇసుక సంపద దోపిడీని అరికట్టాలని కోరుతూ శనివారం తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ రాహుల్‌చంద్రవర్మకు ఆదివాసీ సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. మండలంలోని ఇసుక ర్యాంపుల్లో నుంచి అర్ధరాత్రి అక్రమంగా జేసీబీలతో ఇసుక తవ్వకాలు, టిప్పర్ల సాయంతో డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారని తెలిపారు. ఇసుక ర్యాంపుల్లో మ్యాన్‌పవర్ ఉపయోగించాలని, ఆదివాసీలకు ఉపాధి కల్పించాలని కోరారు. ఆదివాసీ ఐక్య సంఘాల నాయకులు పునెం రాంచందర్, సతీష్, సోమరాజు, రాజబాబు, చంటి పాల్గొన్నారు.

గంపోనిగూడెం హెచ్ఎం సస్పెన్షన్

మంగపేట, మార్చి 30: మండల కేంద్రంలోని గంపోనిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూరటి నాగేశ్వరరావును సస్పెండ్ చేసినట్లు ఎంఈవో రాజేశ్‌కుమార్ శనివారం తెలిపారు. ఇటీవల కొద్ది రోజులుగా నాగేశ్వర్‌రావు విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, మద్యంతాగి విధులకు హాజరవుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో విచారణ జరిపి డీఈవోకు నివేదించగా, ఆయన ఆదేశం మేరకు సస్పెండ్ చేసినట్లు ఎంఈవో తెలిపారు.

బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సురేందర్

మల్హర్, మార్చి 30: బిల్డర్స్ అసోసియేషన్, కాస్-1 కాంట్రాక్టర్ రాష్ట్ర ఆధ్యక్షుడిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం తాడిచర్లకు చెందిన ఉప్పు సురేందర్ ఎన్నికయ్యారు. ముంబైలో జరిగిన దేశవ్యాప్త బిల్డర్స్, క్లాస్-1 అసోసియేషన్ ఎన్నికల్లో ఆయన ఎన్నికయ్యారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ పదవీలో ఆయన రెండేళ్లు కొనసాగనున్నారు.

కెనాల్ గండి పూడ్చివేత

గోవిందరావుపేట, మార్చి 30: మండలంలోని దుంపెల్లిగూడెం శివారులోని మాదిగమాటు(యుటీ) వద్ద రంగపూర్ కెనాల్‌కు గండి పడింది. ఇరిగేషన్ అధికారులు, పోలీసులు చేరుకొని రైతుల సాయంతో ఇసుక బస్తాలతో గండిని పూడ్చివేయించారు. సీఐ శంకర్ మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సై కమలాకర్, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

REAL ESTATE

★Open lands, Plots Old and New Houses, Villas, Duplex Houses, Farm Land 2900 Sq.Yards, Raghunathpalli, For sale Contact: 7396215583. NTW-00

ఆదిత్య శ్రీ రియాల్టర్స్ & డెవలపర్స్

★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ మాకు డెవలప్‌మెంట్‌కి ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి సంప్ర: 9394326111, 7981174745. NTW-323036

LEASE/ RENT

★HNK, అదాలత్ నుండి K.L.N రోడ్‌కు వెళ్ళే మెయిన్ రోడ్ (S.V.కాలనీ) రోడ్ నెం.5, 4 అంతస్తుల భవనం, ప్రతి ఫ్లోర్ 1650 Sft కిరాయి / లీజ్ కి ఇవ్వబడును. (New బిల్డింగ్) సంప్ర।। సెల్ : 9502879612 KMM-11619

HOUSE FOR SALE

★శివ నగర్, వాల్‌మార్ట్ దగ్గర 105 గజాలు వెస్